ADITYA BIRLA
UltraTech
Birla White
EXCEL
Putty

# బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ
# తో
# మార్బుల్-వంటి ఫినిష్
## పొందండి



# బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ తో మార్బుల్-వంటి ఫినిష్ పొందండి




బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ ఒక వైట్ సిమెంట్ ఆధారితమైన పుట్టీ. ఇది హంటర్ వైట్‌నెస్ స్కేల్‌పై **94.5%** స్కోర్ చేస్తూ, మీ గోడలకి అత్యద్భుతమైన తెల్లదనం ఇంకా అత్యుత్తమమైన మార్బుల్-వంటి ఫినిష్ చేకూరుస్తుంది.

### బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ ఎందుకు?



మార్బుల్-వంటి ఫినిష్

అత్యద్భుతమైన తెల్లదనం

## ఎక్సెల్ పుట్టీ అనుప్రయోగాలు:

### అనుప్రయోగాలకు అవకాశాలు:

- ఈ ఉత్పత్తిని సిమెంట్ ఆధారితమైన ప్లాస్టర్/కాంక్రీట్/మోర్టార్ గోడల వంటి లోపలి/బయటి ఉపరితలాలకి ఇంకా సీలింగ్ ఉపరితలానికి రెండు కోట్స్‌లో 1.5 మిమీ మందం వరకు పూయవచ్చును. ఈ ఉత్పత్తికి క్యూరింగ్ అవసరం లేదు.

### కావలసిన ఉపకరణాలు

- ఎజాతీయమైన మిశ్రమాన్ని తయారు చేసేందుకు మెకానికల్ స్టిరర్‌ని ఉపయోగించాలి. పూసే పనికి పుట్టీ బ్లేడ్/స్ప్యాటులా ఇంకా గుర్మలని ఉపయోగించాలి.

### ఉపరితలాన్ని/అడుగుతట్టుని* సిద్ధం చేయడం

- ఎమరీ పేపర్, పుట్టీ బ్లేడ్ లేదా వైర్ బ్రష్ మొదలైనవాటిని ఉపయోగించి మురికి, ధూళి, ఆర్గానిక్ సాల్వెంట్ (డీ-షట్టరింగ్/క్యూరింగ్-ఫ్రీ కాంపౌండ్) ఇంకా నూనె మొదలైనటువంటి వదులుగా అంటుకొని ఉన్న పదార్థాలను తొలగించండి.



### అడుగుతట్టుని తడపడం

- "బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీని" పూసే ముందు ఉపరితలాన్ని తడపవలసిన అవసరం లేదు.



### "ఎక్సెల్ పుట్టీని" కలపడం

- మిశ్రమ నిష్పత్తి: 1 కేజీ బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీని 45% మంచినీటిలో (1 కేజీ ఎక్సెల్ పుట్టీ + 450 మిలీ నీరు) మెల్లమెల్లగా కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. క్రీమీ చిక్కదనాన్ని పొందేందుకు ఉత్తమంగా మెకానికల్ స్టిరర్‌తో (3-5 నిమిషాలు)/చేత్తో మెటాలిక్ రాడ్ ఉపయోగించి 10-15 నిమిషాల పాటు చురుకుగా మిక్స్ చెయ్యాలి. శ్రేష్ఠమైన ఫలితాలు పొందేందుకు బాగా కలిపిన తరువాత మిశ్రమాన్ని 5 నిమిషాల వరకు అలాగే ఉంచండి. తయారు చేయబడిన మిశ్రమాన్ని 3-3.5 గంటల్లోగా ఉపయోగించాలి.



## ఉపరితలంపై/అడుగుతట్టుపై పూసే విధానాలు:

- బాగా కలిపిన తరువాత, బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ మొదటి కోట్‌ని పుట్టీ బ్లేడ్ సహాయంతో గోడ/అడుగుతట్టు మీద సమానంగా పూయండి. పూసేటప్పుడు అడుగుతట్టు ఉపరితలం ఉష్ణోగ్రత 40° సెల్సియస్ కంటే ఎక్కువ కాకుండా శ్రీతపరచండి.

- బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ మొదటి కోట్ ఆరిన తరువాత, వదులుగా ఉన్న కణాలను తొలగించడానికి ఉపరితలాన్ని తడి స్పాంజ్‌తో లేదా పుట్టీ బ్లేడ్‌తో రుద్దండి.

- ఉపరితలాన్ని కనీసం 3 గంటల వరకు ఆరనిచ్చి, బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ రెండవ కోట్ పూయండి. ఉపరితలాన్ని పూర్తిగా ఆరే దాకా వదిలేయండి.

- టాప్ కోట్ పెయింట్/డిస్టెంపర్ పూసే ముందు ఉపరితలాన్ని 10-12 గంటల వరకు బాగా ఆరనివ్వండి.

- బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ ఫైనల్ కోట్ ఉపరితలాన్ని గరుకుగా ఉన్న ఎమరీ పేపర్‌తో బలంగా రుద్దడం సిఫారసు చేయబడదు. దాని వల్ల బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ నీటి నిరోధక గుణాలు తగ్గిపోతాయి. అయితే, ఏ రకమైన పెయింట్/డిస్టెంపర్ పూసే ముందు ఎత్తుపల్లాలని/ పెచ్చులని పోగొట్టే అవసరం ఏ మాత్రమైనా ఉంటే, మెరిసే తెల్లని ఉపరితలం పొందేందుకు ఉపరితలాన్ని అతి సన్నని, 500 నంబర్ కంటే తక్కువ కాని వాటర్-ప్రూఫింగ్ ఎమరీ పేపర్‌తో సున్నితంగా లెవెల్ చేయండి.

- మొత్తం రెండు కోట్ల మందమూ అత్యధికంగా 1.5 మిమీకి పరిమితమై ఉండాలి.

- పెయింట్ పూసే ముందు ప్రైమర్ అవసరం లేదు.

## సాంకేతిక పరామితులు:

| క్ర. సం. | సాంకేతిక పరామితులు | ప్రత్యేక లక్షణాలు | పరీక్ష పద్ధతి |
|---|---|---|---|
| 1 | *కవరేజ్ (చె.అ./కేజీ) (శ్రేష్ఠమైన నున్నని ఉపరితలంపై) | 18-21 | ఇన్ హౌస్ |
| 2 | పాట్ లైఫ్ (గంటలు) | 3.0-3.5 | ఇన్ హౌస్ |
| 3 | టెన్సైల్ స్ట్రెంత్ @28 రోజులు (ఎన్/మిమీ$^2$) | ≥1.0 | EN 1348 |
| 4 | వాటర్ కెపిలరీ అబ్సార్ప్షన్ (మిలీ), 30 నిమి @28 రోజులు | ≤0.60 | కార్స్టెన్ ట్యూబ్ |
| 5 | కంప్రెసివ్ స్ట్రెంత్ @28 రోజులు (ఎన్/మిమీ$^2$) | 3.5-7.5 | EN 1015-11 |
| 6 | బల్క్ డెన్సిటీ (గ్రా/సెమీ$^3$) | 0.8-1.0 | ఇన్ హౌస్ |

*ఈ విలువ నున్నని ఉపరితలంపై; అయితే ఇది ఉపరితలం టెక్స్చర్‌ని బట్టి మారవచ్చు.

## హెచ్చరికలు:

బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీని కలపడం చాలా ముఖ్యమైన పని. అంచేత, సున్నదనం ఇంకా కవరేజ్ విషయంలో శ్రేష్ఠమైన ఫలితాలు పొందేందుకు దాన్ని చేత్తో లేదా మెకానికల్ స్టిరర్‌తో సరైన విధంగా చాలా జాగ్రత్తగా కలపాలి. సమానమైన పేస్ట్ తయారైయ్యే వరకు కలుపుతూ ఉండాలి.

మూడున్నర గంటలలోగా ఉపయోగించడానికి అవసరమైనంత బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీ మిశ్రమాన్ని మాత్రమే కలపాలి.

బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీని పిల్లలకి అందకుండా ఉంచాలి.

మింగితే హానికరమైనది; కడుపులోకి వెళ్ళినట్లైతే, వెంటనే వైద్యునితో సంప్రదించండి.

మంట పుట్టినా, తగ్గకుండా అలాగే ఉన్నా, చర్మాన్ని వెంటనే ఎక్కువ నీళ్ళతో కడిగి డాక్టర్‌కి చూపించండి.

## చెయ్యవలసినవి:

- గోడ ఉపరితలం మురికి లేకుండా ఉండేలా నిశ్చితపరచండి.
- ఉపయోగించే ముందు బాగా కలపండి.
- చల్లగా, పొడిగా ఉన్న చోట చేర్చిపెట్టండి.
- పూసేటప్పుడు సంరక్షక గాగుల్స్ పెట్టుకోండి.
- స్యాండింగ్ ఇంకా ఉపరితలాన్ని సిద్ధం చేసేటప్పుడు, ధూళిని పీల్చకుండా ఉండేందుకు సరైన నోస్ మాస్క్ ఉపయోగించవలసిందని సిఫారసు చేయబడుతోంది.

## చెయ్యకూడనివి:

- బిర్లా వైట్ ఎక్సెల్ పుట్టీని నేరుగా వదులుగా అంటుకొని ఉన్న/మురికి ఉన్న గోడ ఉపరితలానికి పూయకండి.
- నిర్దేశించినదాని కంటే ఎక్కువ నీరు పొయ్యకండి.

మరిన్ని వివరాల కొరకు ఇక్కడ స్కాన్ చేయండి!


**బిర్లా వైట్ – అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ వారి యూనిట్**

గ్రౌండ్ ఫ్లోర్, అహురా సెంటర్, 82, మహాకాళి కేవ్స్ రోడ్,

ఎమ్.ఐ.డీ.సీ. ఆఫీస్ దగ్గర, అంధేరీ (ఈ), ముంబయి, మహారాష్ట్ర 400 093.

Website: www.birlawhite.com | టోల్ ఫ్రీ నం.: 1800 11 1717

www.facebook.com/BirlaWhiteCement | twitter.com/BirlaWhite